**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేది: 2 ఫిబ్రవరి, 2019.

**శ్రీయుత ముఖ్య ఎన్నికల అధికారి గారికి,**
సచివాలయం,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో తప్పులను సవరించాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల అధికారికి పంపిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాము. **జె.ప్రభాకర్, ఆఫీసు కార్యదర్శి**

ఆర్యా!

**విషయము :** **కృష్ణ - గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం - ఓటర్ల డ్రాఫ్ట లిస్టుల విడుదల - అభ్యంతరాలు తెలియపరచుట - ఎక్కువ సంఖ్యలో అర్హులైన ఓటర్ల ధరఖాస్తులు తిరస్కరించుట - కారణం తెలియపరచకపోవుట- నూతన దరఖాస్తులు స్థానిక అధికారులు తీసుకొనకపోవుట - తుది జాబితాలో లోపాలు సవరించి - లిస్టులు విడుదల చేయుట - గురించి.**

**సూచిక :** **ది. 11.01.2019న విడుదలైన డ్రాఫ్టు ఓటర్ల లిస్టుల ప్రకారం.**

**& & & &**

ఎన్నికల కమిషనర్ విడుదల చేసిన షెడ్యుల్ ప్రకారం జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు నూతన ఓటర్ల దరఖాస్తులు స్వీకరించాలి. దీనికి భిన్నంగా స్థానిక అధికారులు వ్యవహరిస్తున్నారు. ఆన్‌లైన్‌లో చేసుకోమని సలహా ఇస్తున్నారు. స్థానిక అధికారులు గతంలో మాదిరిగానే దరఖాస్తు స్వీకరించే విధంగా చర్యలు తీసుకొనగలరు.

అదే విధంగా తుది జాబితాలో లోపాలు సవరించి ఓటర్ల లిస్టులు విడుదలకు చర్యలు తీసుకొనగలరు.

2017 ఎన్నికల్లో వేలాదిగా అర్హతలు లేనివారు దొంగ ఓట్లుగా నమోదయ్యానారు. ఆనాటి ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదులు పంపిన తర్వాత ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ల ద్వారా విచారణ జరిపి 40వేల ఓట్లు తొలగించడం జరిగింది. కావున ఈ ఎన్నికల్లో దొంగ ఓట్ల నమోదు కాకుండా తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాం.

అందుకు ఎన్నికల కమీషన్ వెబ్‌సైట్‌నందు ఓటర్ నమోదు సందర్భంగా పెట్టుకొన్న ఆప్లికేషన్ మరియు అర్హతల పత్రం (డిగ్రీ) డిస్‌ప్లే చేయవలసిందిగా కోరుతున్నాం.

మొదటి దశ లిస్టునే సరిగా వెరిఫికేషన్ జరగలేదు. అందుకు క్రింది ఉదాహరణలు పొందుపరిచాము. ఇప్పుడు ప్రస్తుతం నమోదు అవుతున్న ఆన్‌లైన్, ఆఫ్ లైన్ ఓట్లను తప్పనిసరిగా వెరిఫికేషన్ జరుగునట్లు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాము.

**ఉదాహరణలు :**

కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గానికి సంబంధించి ది. 11.01.2019న డ్రాఫ్టు లిస్టులు విడుదల కావడం జరిగింది. దీనిలో అనేక లోపాలు ఉన్నాయి. క్షేత్ర స్థాయిలో దరఖాస్తులు పరిశీలించకుండా అర్హులైన వారి ధరఖాస్తులు కూడా తిరస్కరించుట జరిగింది. ఎందుకు తిరస్కరించారో కారణాలు తెలుపలేదు.

**"త్రిప్పి చూడగలరు"**

20% దరఖాస్తులు తిరస్కరించాలి అనే లక్ష్యంతో చేసినట్లుగా తెలుస్తుంది. కొన్ని పట్టణ ప్రాంతాలలో 50% దరఖాస్తులు తిరస్కరించి యున్నారు.

- గుంటూరు జిల్లాలో మొత్తం దరఖాస్తు చేసినవి - 141277
- డ్రాఫ్ట లిస్టులో చేర్చినవి - 112642
- తిరస్కరించబడినవి - 28635 (20.2%)

వినుకొండలో - 45%, బాపట్ల - 43%, నర్సరావుపేట - 30%, చిలకలూరిపేట - 27%, పొన్నూరు-26%, సత్తెనపల్లి -25% దరఖాస్తులు తిరస్కరించారు.

సరైన కారణం లేకుండా తిరస్కరించబడిన వాటిని పరిశీలించి అర్హులైన వాటిని చేర్చాలి. తిరస్కరణకు గురైనవారి లిస్టులు ప్రకటించాలి. కారణాలు దరఖాస్తులు చేసిన వారికి తెలుపాలి. ఆన్‌లైన్‌లో ఉంచాలి.

**<u>ఓటర్ల కేటాయింపు లోపాలు :</u>**

**(1)** నివాస ప్రాంతానికి దగ్గరలో ఉండే పోలింగ్ కేంద్రంలో ఓటర్లను కేటాయించాలి. దీనికి భిన్నంగా కేటాయించారు.

**(2)** ఒక మండల పరిధిలోని ఓటర్లను ఆ మండల పరిధిలోగల పోలింగ్ కేంద్రంలో కేటాయించాలి.

**(3)** పట్టణ ప్రాంతాలలో ఇంటి నెంబరు వారీగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లను కేటాయించాలి.

**(4)** ఒకే ఇంటిలోని ఓటర్లను వివిధ కేంద్రాలలో కేటాయించుట జరిగింది. దీనిని సవరించాలి.

**(5)** కొన్ని పేర్లు 2,3 సార్లు రిపీట్ అయినాయి. వాటిని సవరించాలి.

**(6)** పట్టణ ప్రాంతాలలో నివాసానికి దగ్గరి కేంద్రంలో ఓటర్లను కేటాయించాలి.

**(7)** కృష్ణాజిల్లా తిరువూరు మండలంలో కొంతమంది పేర్లు నమోదు కాబడియుండలేదు. వారి అప్లికేషన్లు ఇవ్వడానికి కృష్ణా జిల్లా తిరువూరు మండల తహశిల్దార్ కార్యాలయానికి వెళ్లగా ఆ కార్యాలయ సిబ్బంది తీసుకొనపోగా మీరు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోండి అని సమాధానం ఇచ్చుచున్నారు.

**<u>ఉదా:</u>**

**(1)** గుంటూరు పట్టణంలోని (పి.యస్-187) ఓటర్లను 70 కి.మి. దూరంలోగల బెల్లంకొండ పి.యస్ నెం.135కు కేటాయించారు. సీరియల్ నెం. 1,2,3.

**(2)** గుంటూరు పట్టణంలోని పి.యస్.నెం. 187 ఓటర్లను అచ్చెంపేట పి.యస్.నెం. 136కు కేటాయించారు సీరియల్ నెం. 2,3.

**(3)** అమృతలూరు మండలానికి చెందిన అచ్చెంపేట పి.యస్.నెం. 136కు కేటాయించారు. సీరియల్ నెం. 7, 8.

**(4)** గుంటూరు, ఎ.ఎల్ కాలేజీలో గల పోలింగ్ కేంద్రాలలో పి.యస్.నెం. 187, 188, 189, 190 ఇతర మండలాలు కృష్ణా జిల్లాకు సంబంధించి ఓటర్లను కేటాయించుట జరిగింది. దీనిని సవరించాలి.

పి.యస్.నెం. 187లో కేటాయించినవి - 1) కొలకలూరు (తెనాలి మండలం)
2) 689-లేమల్లె, 691-మునుగోడు (అమరావతి మం)
3) 693-నందిగామ (సత్తెనపల్లి మం), 694-నర్సరావుపేట
4) 714-శావల్యాపురం, 734-నకరికల్లు, 735-బాపట్ల

పి.యస్.నెం. 189లో కేటాయించినవి- 349, 350- తెనాలి, 351-పెదకాకాని, 352-కానూరు(కృష్ణా)

పి.యస్.నెం. 190లో కేటాయించినవి- 544-పల్లెకోన (భట్టిప్రోలు మం), 554-వినుకొండ, 558- దుగ్గిరాల, 560-కొండూరు (కృష్ణా)

పి.యస్.నెం.187 ఎ.ఎల్ కాలేజీలోని కేంద్రానికి పట్టణంలో అన్ని ప్రాంతాలలోని ఓటర్లను కేటాయించారు. (ఉదా- 44-చుట్టుగుంట, 523-నల్లచెరువు, 524-సంపత్‌నగర్, 696-పాతగుంటూరు)

**అభివందనములతో...**

**(వై.వెంకటేశ్వరరావు)**
రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి